# మీ జాబులు - మా జవాబులు

**వేమూరి వేంకట రామనాథంగారు, న్యూయార్క్.**

ఈసారి సంఘమిత్ర ముఖచిత్రం (రంగవల్లి) బాగుంది. చరిత్రకెక్కిన చరితార్థులు శీర్షికలో 'భద్రాచల రామదాసు'ను గురించిన అంశము చాలా బాగుంది. మాధురి శ్రీవారు చివరి వరకూ చక్కని సస్పెన్స్‌తో బాగుంది. ఆచారములు - అంతరార్థములు శీర్షికలో 'దీపం వెలిగించడమెందుకు' అనే విషయం గురించి వివరణ బాగుంది. ఈ సంఘమిత్ర సంచికలో నేను గమనించిన తప్పులు మీకు తెలియజేస్తున్నాను. మీ సంచికలో తప్పులను ఎంచడము ఉద్దేశ్యము ఎంతమాత్రమూ కాదు. చాలా పత్రికలతో పోలిస్తే, సంఘమిత్రలో దొర్లిన తప్పులు ఎన్నదగ్గవికావు. కాని, పత్రిక ఇంకా ఇంకా మేలైన విధముగా తీర్చిదిద్దుతారన్న నమ్మకముతో ప్రస్తావిస్తున్నాను. ధన్యవాదములు.

| పేజీ సంఖ్య | ఎక్కడ | ఒప్పు | తప్పు |
|---|---|---|---|
| 8 | 3వ పద్యము | శీతకము | శతకము |
| 18 | 4వ పేరాగ్రాఫ్‌లో చివరి పంక్తి | క్రొవ్వు | క్రొవ్వు |

**ధన్యవాదములు. పత్రిక నాణ్యతను దృష్టిలో ఉంచుకుని మీరు పంపుతున్న సలహాలు, సూచనలు మాకెంతో ఉపకరిస్తున్నవి. పత్రికను మీ అభీష్టము మేరకు తప్పులు ఎంచలేని విధముగా తీర్చిదిద్దాలన్నదే మా ఆకాంక్ష. మీ ఆశీర్వాదబలంతో ఆ విషయములో సఫలీకృతులము కాగలమని ఆశిస్తున్నాము. ॥సం॥**

*** *** ***

**ఆర్. ఎస్. భామ, డెన్వర్.**

సంఘమిత్ర ఆశయములు ఎందరికో స్ఫూర్తినిచ్చేవిధముగా ఉన్నాయి. సంఘమిత్ర చేబడుతున్న వివిధ కార్యక్రమములు ఒకదానిని మించి మరొకటి ఉండడం చాలా గొప్ప విషయం. మీ కృషిని మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నాను. 'నేను సైతం' సంఘమిత్ర కోసం చిన్న చిన్న చిట్కాలు పంపాలనే నిర్ణయానికి వచ్చాను. ఈ ఉత్తరంతో పాటు జతచేసిన చిట్కాలు ప్రచురించడానికి అర్హత కలిగినవైతే స్వీకరించుమని మనవి.

**మీ అభిమానానికి చాలా గర్వముగా ఉంది. గత రెండు సంవత్సరములుగా చేయవలెనని తలచిన ఈ చిట్కాల పర్వం మీ కారణముగా మొదలవ్వబోతోందని ఆనందముగా ఉంది. మీరు పంపిన చిట్కాలు ప్రాథమిక పరిశీలనలో బాగున్నట్లు తోచింది. త్వరలో మీ చిట్కాలను సంఘమిత్రద్వారా మిత్రులందరికీ అందేటట్లు చూసే బాధ్యత మాది. ॥సం॥**

*** *** ***

**పాఠకులకు మనవి**

*మీకు తెలిసిన విషయములను పంపితే, సంఘమిత్ర ద్వారా అది నలుగురితో పంచుకుందాం!*